www.trinetnews.com

ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

తెలంగాణ స్పాట్

trinetNEWS

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దినపత్రిక

రెబల్స్ నామినేషన్లు ఉపసంహరించుకోవాలి.. పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే చర్యలు తప్పవు

రెబల్స్ నామినేషన్లు ఉపసంహరించుకోవాలి.. పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే చర్యలు తప్పవు *కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం.. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ నేతలను ఆదేశించారు. రెబల్స్‌గా నామినేషన్లు వేసిన వారితో ఉపసంహరింపజేయాలని, పార్టీ అధికారికంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు త్వరగా బీ-ఫారాలు అందించాలని సూచించారు. పార్టీ నిర్ణయాలను ధిక్కరించి ముందుకు వెళ్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నప్పుడు కేటాయించిన స్థానాల్లో మిత్రపక్షాల అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. సమర్థులైన అభ్యర్థులు ఎంపికకు ప్రాధాన్యం తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం అభ్యర్థులను నిలబెట్టవద్దని చంద్రబాబు సూచించారు. మిత్రపక్షాలతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో బలాబలాలను అంచనా వేయాలని, ప్రజల్లో గుర్తింపు ఉన్న, ప్రజలు ఆమోదించిన సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేయాలని చెప్పారు. కూటమి తరపున సీట్లు కేటాయించిన అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత అన్ని పార్టీల నేతలపై...

→ contd.

సంపుటి 01 | సంచిక 294 | ఎడిటర్ : వెంకట్రేష్వర్రావు | బుధవారం అక్టోబర్ 21, 2026 | పేజీలు:4 | వెల. 10/-

తెలంగాణ వార్తలు

అడుగంటుతున్న భూగర్భజలాలు.. రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితులు

(స్టోరీ) అడుగంటుతున్న భూగర్భజలాలు రాష్ట్రంలో ఆందోళనకరపరిస్థితులు గతేడాదితో పోలిస్తే సగటున 5 మీటర్ల లోతుకు పడిపోయిన నీటి మట్టాలు పెరుగుతున్న నీటి వినియోగం.. హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20 : రాష్ట్రంలో భూగర్భ జలాల

(స్టోరీ) అడుగంటుతున్న భూగర్భజలాలు రాష్ట్రంలో ఆందోళనకరపరిస్థితులు గతేడాదితో పోలిస్తే సగటున 5 మీటర్ల లోతుకు పడిపోయిన నీటి మట్టాలు పెరుగుతున్న నీటి వినియోగం.. హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20 : రాష్ట్రంలో భూగర్భ జలాల పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. ఒకవైపు పెరుగుతున్న జనాభా, మరోవైపు విస్తరిస్తున్న పట్టణీకరణ, వ్యవసాయ అవసరాలతో భూగర్భ జలాల వినియోగం గణనీయంగా పెరుగుతున్నది. దీనికి తోడు వర్షపాతం, భూమిలోకి ఇంకే నీటి పరిమాణం, భూగర్భ జలాల వినియోగం మధ్య సమతుల్యత దెబ్బతిని నీటిమట్టాలు వేగంగా పడిపోతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు గతేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గిందని భూగర్భ జల వనరుల శాఖ నివేదిక వెల్లడిస్తున్నది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, నల్గొండ, సంగారెడ్డి జిల్లాల్లోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నది. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో సగటున 5 మీటర్ల మేర భూగర్భజలాల మట్టం పడిపోయినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. నీటి వనరుల సంరక్షణ, భూగర్భజలాల పునరుద్ధరణపై ప్రభుత్వం తక్షణ దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఈ పరిస్థితి స్పష్టం చేస్తున్నది. నగరాల్లో నానాటికీ తగ్గుతున్న జలాలు రాష్ట్రంలో భూగర్భ జలాలు తగ్గుతున్న ప్రాంతాల్లో గ్రేటర్ హైదరాబాద్ ముందు వరుసలో ఉన్నది. జనాభా పెరుగుదలతో పాటు నివాస సముదాయాలు, వాణిజ్య భవనాలు, పరిశ్రమలు విస్తరిస్తుండడం తో నీటి అవసరాలు పెరుగుతున్నాయి. అనేక ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు బోరు బావులపైనే ఆధారపడాల్సి వస్తున్నది. జలాలను తోడిపోస్తున్న వేగానికి అనుగుణంగా భూమిలోకి నీరు ఇంకే పరిస్థితి లేదు. ఎల్నినో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు పడలేదు. జలమట్టాలు పెరగలేదు. దీంతో వేగంగా భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. భూగర్భ జలాల లెక్కలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భూగర్భజలాల నీటిమట్టం 3.57 మీటర్ల నుంచి 10.01 మీటర్లకు పడిపోయింది. సుమారు 6.44 మీటర్లు లోతుగా నమోదైంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6.29 మీటర్లు, వికారాబాద్ జిల్లాలో 6.17 మీటర్ల లోతులో నీటిమ ట్టాలు ఉన్నట్లు అధికారులు పేర్కొం టున్నారు. మరోవైపు, నల్గొండ, సంగా రెడ్డి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో నీరు 8 నుంచి 12 మీటర్ల లోతుకు చేరినట్లు సమాచారం. ప్రాంతాలవారీగా నీటి మట్టాల్లో వ్యత్యాసాలు ఉండడం, ఒకే జిల్లాలో కొన్ని చోట్ల పరిస్థితి మెరుగ్గా ఉండగా మరికొన్ని చోట్ల దిగజారడం గమనించాల్సిన అంశం. అదే విధంగా మహబూబ్ నగర్, వికారాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో 9 నుండి 13 మీటర్ల లోతుకు పడిపోయిన మట్టాలు పడిపో యాయి. నల్గొండ, సంగారెడ్డి జిల్లాల్లో 8 నుంచి 12 మీటర్ల లోతుకు, ఖమ్మం, సూర్యాపేట, పెద్దపల్లి, జగిత్యాల వంటి కెనాల్ ఆయకట్టు ఉన్న జిల్లాల్లో 4 నుంచి 7 మీటర్ల లోతులోనే లభ్యమవుతున్నట్లు అధికారులు తెలిపారు. 10 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు వెళ్లిన ప్రాంతాలు ప్రమాదకర కేటగిరీలోకి చేరినట్లు అధికారులు తెలిపారు. భూమిలోకి ఇంకేదెంత? పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, కాంక్రీట్ నిర్మా ణాలు, పేవ్మెంట్లు పెరగడంతో వర్షపు నీరు నేరుగా భూమిలోకి ఇంకే అవకాశా లు తగ్గుతున్నాయి. చెరువులు, కుంటలు, నాలాలు, సహజ నీటి ప్రవాహ మార్గాలు ఆక్రమణలకు గురికావడం లేదా వాటి నిల్వ సామర్థ్యం తగ్గడం కూడా నీటి ని ర్వహణపై ప్రభావం చూపుతున్నది. హైదరాబాద్ లో భూగర్భ జలాల తగ్గుదలకు వర్షపాతం లోటుతోపాటు వర్షపు నీటిని సమర్థంగా భూమిలోకి ఇంకించలేక పోవడం, పట్టణీకరణ వంటి అంశాలు కారణమవుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. బోర్లు విఫలమైతే పరిస్థితి ఏంటి? భూగర్భ జలాలు మరింత లోతుకు వెళ్లడం వల్ల గృహాలు, అపార్ట్మెంట్లు, చిన్న పరిశ్రమలు, వ్యవసాయ బోర్లపై ఆధారపడే కుటుంబాలపై ప్రభావం పడే అవకాశం ఉన్నది. నీటిమట్టం తగ్గిన కొద్దీ కొన్ని బోర్లలో సరఫరా తగ్గవచ్చు. మరికొన్ని బోర్లు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంటుంది. కొత్త బోర్లు వేయడం, ఇప్పటికే ఉన్న బోర్లను మరింత లోతుకు తీసుకెళ్లడం వంటి చర్యలతో కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతున్నది. వ్యవసాయ రంగంపై ప్రభావం వ్యవసాయ రంగంలోనూ నీటి లభ్యత కీలకం. సాగు అవసరాలకు భూగర్భ జలాలపై అధికంగా ఆధారపడే ప్రాం తాల్లో నీటిమట్టాలు తగ్గితే పంటల సాగు ఖర్చులు పెరిగే అవకాశం ఉన్నది. బోర్ల నిర్వహణకు విద్యుత్ వినియోగం పెరగడం, నీటిని పైకి తోడేందుకు ఎక్కువ శ్రమ అవసరం కావడం రైతులకు అదనపు భారంగా మారను న్నది. అయితే, ఈ ప్రభావాల తీవ్రత స్థానిక భౌగోళిక పరిస్థితులు, బోర్ల లోతు, పంటల రకం, ప్రత్యామ్నాయ నీటి వనరుల లభ్యతపై ఆధారపడి ఉంటుంది. 2. రాష్ట్రంలో ఉన్న 53,685 జల వనరుల్లో 53,244 జల వనరులు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ప్రాజెక్టుల్లో డేంజర్ బెల్ రాష్ట్రంలోని కృష్ణా, గోదావరి బేసిన్లోని ప్రాజెక్టులు డేంజర్ బెల్ మోగిస్తున్నాయి. గతేడాది కంటే తక్కువ నీటి మట్టం ఉన్నది. ఎల్నిన్ ఎఫెక్ట్ రాష్ట్రంపై స్పష్టమైన ప్రభావం చూపుత...

తెలంగాణ వార్తలు

జేఎల్ స్కామ్: బీఆర్ఎస్ పాలనలో 150 మంది ఫేక్ లెక్చరర్ల నియామకం?

Staff Reporter

జేఎల్ స్కామ్లో కళ్లు తిరిగే నిజాలు బీఆర్ఎస్ పాలనలో 270 మందికి ఉద్యోగాలు 150 మంది సర్టిఫికెట్లు ఫేక్! హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఒక్కక్కటి బహిర్గతం అవుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో డిగ్రీ కాలేజీల్లో కూడా ఇదే నకిలీ దందా నడిచింది. రెగ్యులర్ అయిన 270 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లలో 150 మందికి పైగా చదువురాని పంతుళ్లు ఉన్నారని విశ్వాసనీయ వర్గాల సమాచారం. నకిలీగాళ్ల ఇష్టారాజ్యం 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో 38లో డిగ్రీ కాలేజీ కాంట్రాక్ట్ లెక్చరర్ల అంశం కూడా ఉన్నది. మొత్తం 270 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లని పర్మినెంట్ చేసుకోవడానికి ఈ జీవోలో అనుమతి ఇచ్చారు. మినిమం టైమ్ స్కేల్ కింద మరో 10 మందిని పర్మినెంట్ చేసుకోవడానికి అనుమతి ఇచ్చారు. అనంతరం పలు ప్రత్యేక జీవోలతో 270 మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పించారు. అటు మినిమ్ టేమ్ స్కేల్ కింద 9 మందిని నియమించుకున్నారు. ఇక్కడ కూడా ఫేక్ లెక్చరర్లే చక్రం తిప్పారు. చెల్లని సర్టిఫికెట్లతో శాశ్వత ఉద్యోగాలు పొంది, డిగ్రీ కాలేజీల్లో చదువులు చెబుతున్నారు. మొత్తం 150 మంది వరకూ నకిలీ లెక్చరర్లు ఉన్నారని విశ్వాసనీయ వర్గాల సమాచారం. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం హై కోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ వేసి విచారణ చేపట్టితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని విద్యార్థి సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

సాహిల్ ఫుడ్స్ యూనిట్లపై 'టీజీ సేఫ్' దాడులు.. 4 లైసెన్సులు సస్పెండ్

సాహిల్ ఫుడ్స్ యూనిట్స్ "టీజీ సేఫ్" దాడులు హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: నగరంలో సాహిల్...

సాహిల్ ఫుడ్స్ యూనిట్స్ "టీజీ సేఫ్" దాడులు హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: నగరంలో సాహిల్ ఫుడ్స్ యూనిట్లపై టీజీ సేఫ్ అధికారులు దాడులు చేశారు. కాటేదాన్ సమీపంలోని ప్రేమావతిపేటలో సాహిల్ ఫుడ్స్ చెందిన 5 తయారీ యూనిట్లలో తనిఖీలు చేపట్టారు. ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై 4 యూనిట్ల ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్లు, రిజిస్ట్రేషన్లను అధికారులు సస్పెండ్ చేశారు. ఆయా యూనిట్లలో కార్యకలాపాలు ఆపేయాలని అధికారులను ఆదేశించారు. స్నాక్స్ తయారీ కేంద్రాల్లో పేరుకుపోయిన ఆహార వ్యర్థాలు, యంత్రాల నిర్వహణలో నిర్లక్ష్యం, సరైన వెంటిలేషన్ లేకపోవడాన్ని గుర్తించారు. ఆహార పదార్థాల్లో కల్తీ అనుమానంతో 11 నమూనాలను అధికారులు సేకరించారు. నిబంధనలకు విరుద్ధమైన లేబులింగ్తో ఉన్న 55 టన్నుల ఆహార పదార్థాలను సీజ్ చేశారు. సీజ్ చేసిన ఆహార పదార్థాల విలువ రూ.33.94 లక్షలు ఉంటుందని అంచనా. ఆహార పదార్థాలను నేల పైనే నిల్వ చేసినట్లు, వివిధ పదార్థాల తయారీ సమయంలో అక్కడి సిబ్బంది గుట్కా, పాన్ మసాలా నములుతున్నట్లు గుర్తించారు.

రికార్డు సమయంలో కృష్ణా ఫేజ్-2 పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి

రికార్డు సమయంలో కృష్ణా ఫేజ్-2 పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి ఉప్పల్ బాగాయత్ సమీపంలో కారు ఢీకొని ధ్వంసమైన ఎయిర్ వాల్వ్ రక్షణ కంచెను సైతం ఢీకొనడంతో భారీగా నీటి లీకేజ్ ఘటన జరిగిన వెంటనే అప్రమత్తమైన జలమండలి ట్రాన్స్‌మిషన్ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు.. ఐదు గంటల్లోనే పునరుద్ధరణ పనులు పూర్తి ట్రాన్స్‌మిషన్, ఆపరేషన్స్...

తెలంగాణ వార్తలు

కొండారెడ్డిపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి దసరా వేడుకలు

Staff Reporter

కొండారెడ్డిపల్లి లో సీఎం రేవంత్ రెడ్డి దసరా వేడుకలు హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసరా పండుగ సందర్భంగా తన స్వగ్రామమైన నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటిస్తున్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో బయలుదేరి కొండారెడ్డిపల్లికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు అధికారులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి చేరుకున్నారు. ర్యాలీలో పెద్ద ఎత్తున గ్రామస్తులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. గజమాలతో సీఎంను గ్రామస్తులు సత్కరించారు. అనంతరం సీఎం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. సాయంత్రం వేళ మైసమ్మ ఆలయంలో పూజలతో పాటు సంప్రదాయ జమ్మి చెట్టు పూజా కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులను నేరుగా కలిసి మాట్లాడారు. కాగా మొదటి నుంచీ దసరా వేడుకలను తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామంలో జరుపుకోవడం రేవంత్ రెడ్డికి ఆనవాయితీగా వస్తోంది. ముఖ్యమంత్రి రాకతో కొండారెడ్డిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

దుర్గమ్మను దర్శించుకున్న ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

దుర్గమ్మను దర్శించుకున్న ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం అమ్మవారి ఆలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి అంతరాలయంలో గవర్నర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఆశీర్వచన మండపంలో గవర్నర్‌కు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, కమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వీకే శీనానాయక్ అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదం, అమ్మవారి చిత్ర పటాన్ని అందజేశారు. మరో వైపు నవరాత్రులు చివరి రోజు కావడంతో దుర్గమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇంద్రకీలాద్రిపై నవరాత్రి వేడుకలు మంగళవారం ముగిసాయి.

శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ నీరు నిలిపివేత.. తాగునీటికే కేటాయింపు!

తెలంగాణ వార్తలు

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి సిఫారస్సు లేఖలు స్వీకరించబడవు

Staff Reporter

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి సిఫారస్సు లేఖలు స్వీకరించబడవు తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున శ్రీవారి దర్శనం, వసతి కోసం తిరుమలలో ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని మంగళవారం టీటీడీ ఒక ప్రకటనలో పేర్కొంది. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే దర్శనం, వసతి కల్పించడం జరుగుతుందని తెలిపింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) ఉన్నంత వరకు ఇది వర్తిస్తుందని స్పష్టం చేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది.

భారత్‌లోనూ ప్రభుత్వ మార్పు కుట్రలు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



భారత్‌లోనూ ప్రభుత్వ మార్పు కుట్రలు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: భారత్‌లోనూ ప్రభుత్వాన్ని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్, ఫ్రాన్స్, నేపాల్‌లలో చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ, ఇలాంటి ప్రయత్నాలు భారత్‌లోనూ కొనసాగుతున్నాయని ఆరోపించారు. అయితే, దేశంలో ప్రభుత్వ మార్పు జరగదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నాగ్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన ఆర్ఎస్ఎస్ విజయదశమి కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ అభివృద్ధి చెందడం, అంతర్జాతీయంగా బలమైన దేశంగా ఎదగడం కొన్ని శక్తులకు ఇష్టం లేదని మోహన్ భగవత్ అన్నారు. దేశాన్ని, హిందూ సమాజాన్ని, ఆర్ఎస్ఎస్‌ను బలహీనపరిచేందుకు కొన్ని శక్తులు ప్రణాళికలు రచిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు కూడా అధికారంపై ఆశతో ఇలాంటి ప్రయత్నాలకు తోడ్పడుతున్నారని ఆరోపించారు. ఫ్రాన్స్‌లో జరిగిన నిరసనలు, బంగ్లాదేశ్, నేపాల్‌లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, పాశ్చాత్య దేశాల నుంచి వస్తున్న ప్రభావాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశంలో సమస్యలు తలెత్తినప్పుడు ప్రజలు ఉద్యమాలు చేయడం సహజమని భగవత్ అన్నారు. అయితే, ఆ ఉద్యమాలు సమస్యలకు పరిష్కారాలను కనుగొనే దిశగా సాగాలని సూచించారు. సమాజంలో ద్వేషాన్ని, విభేదాలను పెంచేలా ఉండకూడదని పేర్కొన్నారు. ఓట్ల కోసం, ప్రజాదరణ కోసం మాత్రమే ఉద్యమాలు చేపట్టడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. సమాజంలో చర్చలు, పరస్పర సంభాషణల ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని అన్నారు.

వైభవోపేతంగా శ్రీవారి చక్రస్నానం

వైభవోపేతంగా శ్రీవారి చక్రస్నానం చక్రధారుడి దివ్యస్నానం.. పుష్కరిణిలో వేలాది మంది భక్తుల పుణ్యస్నానాలు లోకక్షేమం, సకల జీవరాశుల శ్రేయస్సు కోసం పవిత్ర అవభృథ స్నానం తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: శ్రీవేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపు ఘట్టమైన చక్రస్నానం మంగళవారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామివారి పుష్కరిణిలో పవిత్ర స్నానం చేయించగా, వేలాది మంది భక్తులు పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. వైభవంగా పల్లకీ ఉత్సవం చక్రస్నానానికి ముందు తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల వరకు స్వామివారి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. అనంతరం...

తెలంగాణ వార్తలు

ఘనంగా ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు.. త్వరలో ఎస్వీ మ్యూజియం ప్రారంభం

Staff Reporter

ఘనంగా ముగిసిన శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు.

ఘనంగా ముగిసిన శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు.. భక్తులకు విశేష సేవలు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడి.. త్వరలో భక్తులకు అందుబాటులోకి ఎస్వీ మ్యూజియం** తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా, విజయవంతంగా ముగిశాయని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన ఉత్సవాల్లో లక్షలాది మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు, పోలీసు, విజిలెన్స్ సిబ్బంది సహా ప్రతి ఒక్కరికీ టీటీడీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయవంతమైన సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ నాయుడు మాట్లాడుతూ, ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని చెప్పారు. అద్భుతమైన విద్యుత్ అలంకరణలు రూపొందించిన ఉద్యోగులను అభినందించారు. భారీ వర్షాల కారణంగా కొంత ఇబ్బంది ఎదురైనా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి వాహనసేవలను దర్శించుకున్నారని తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధికారులు, సిబ్బంది భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించారని ప్రశంసించారు. భక్తుల రాకతో కళకళలాడిన తిరుమల గడిచిన ఎనిమిది రోజుల్లో 6.46 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని బీఆర్ నాయుడు వెల్లడించారు. భక్తులు హుండీ ద్వారా రూ.25.79 కోట్ల కానుకలను సమర్పించగా, 22.60 లక్షల మందికి అన్నప్రసాదాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. 2.44 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించగా, 34.34 లక్షల లడ్డూలను విక్రయించినట్లు పేర్కొన్నారు. గరుడసేవ రోజున భారీ వర్షం కురిసినప్పటికీ భక్తులకు నిరంతరాయంగా సేవలు అందించామని చెప్పారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా, వైద్య, భద్రత,...

తెలంగాణ రక్షణ సేన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్

తెలంగాణ రక్షణ సేన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ వరంగల్ - ఖమ్మం...

తెలంగాణ రక్షణ సేన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ వరంగల్ - ఖమ్మం - నల్గొండ స్థానం నుంచి అభ్యర్థిగా ఖరారు* దసరా సందర్భంగా ప్రకటించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత* ఎన్నికల కో ఆర్డినేటర్, అబ్జర్వర్ గా సయ్యద్ ఇస్మాయిల్ హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: వరంగల్ - ఖమ్మం - నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ను పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. దసరా పండుగ శుభ ముహూర్తాన పార్టీ తరపున ప్రత్యక్ష...

హైదరాబాద్‌లో అలరించిన 'సంకీర్తన స్వర సమ్మేళనం'

తెలంగాణ వార్తలు

రెబల్స్ నామినేషన్లు ఉపసంహరించుకోవాలి.. పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే చర్యలు తప్పవు

Staff Reporter

రెబల్స్ నామినేషన్లు ఉపసంహరించుకోవాలి.. పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే చర్యలు తప్పవు *కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం.. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ నేతలను ఆదేశించారు. రెబల్స్‌గా నామినేషన్లు వేసిన వారితో ఉపసంహరింపజేయాలని, పార్టీ అధికారికంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు త్వరగా బీ-ఫారాలు అందించాలని సూచించారు. పార్టీ నిర్ణయాలను ధిక్కరించి ముందుకు వెళ్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నప్పుడు కేటాయించిన స్థానాల్లో మిత్రపక్షాల అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. సమర్థులైన అభ్యర్థుల ఎంపికకు ప్రాధాన్యం తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం అభ్యర్థులను నిలబెట్టవద్దని చంద్రబాబు సూచించారు. మిత్రపక్షాలతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో బలాబలాలను అంచనా వేయాలని, ప్రజల్లో గుర్తింపు ఉన్న, ప్రజలు ఆమోదించిన సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేయాలని చెప్పారు. కూటమి తరఫున సీట్లు కేటాయించిన అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత అన్ని పార్టీల నేతలపై ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యం కల్పించాలని సూచించారు. వేలాది మంది కార్యకర్తలకు ప్రజాసేవ చేసే అవకాశం ఈ ఎన్నికల ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. పొత్తులు, ఇతర రాజకీయ సమీకరణాల కారణంగా కొందరికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించలేకపోతే, వారికి నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పిస్తామని తెలిపారు. ఇంటింటి ప్రచారంతో ప్రభుత్వ పనితీరును వివరించాలి ఎన్నికల ప్రచారాన్ని క్షేత్రస్థాయి నుంచి ప్రారంభించాలని, ఇంటింటి ప్రచారం నిర్వహించి బూత్ స్థాయి వరకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని చంద్రబాబు ఆదేశించారు. నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ ఉంటేనే నాయకులుగా గుర్తింపు లభిస్తుందని చెప్పారు. గ్రామాల్లో సమర్థులైన నాయకులు లేకపోతే అక్కడ పార్టీ బలహీనపడుతుందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే నేతలను ఎంపిక చేసుకుంటే పార్టీ మరింత పటిష్ఠమవుతుందని పేర్కొన్నారు. ఈ నెల రోజులు పార్టీ నేతల పనితీరుకు పరీక్ష వంటివని వ్యాఖ్యానించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు, సర్పంచ్ పదవులకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లో కూటమి మెరుగైన ఫలితాలు సాధించాలని చంద్రబాబు ఆకాంక్షించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన 57 శాతం స్ట్రైక్‌రేట్ కంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా నేతలు పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం ఎన్నికలు జరగని మున్సిపాలిటీలకు కూడా త్వరలో ఎన్నికలు జరగనున్నాయని...

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి సిఫారస్సు లేఖలు స్వీకరించబడవు

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి సిఫారస్సు లేఖలు స్వీకరించబడవు తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున శ్రీవారి దర్శనం, వసతి కోసం తిరుమలలో ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని మంగళవారం టీటీడీ ఒక ప్రకటనలో పేర్కొంది. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే దర్శనం, వసతి కల్పించడం జరుగుతుందని తెలిపింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) ఉన్నంత వరకు ఇది వర్తిస్తుందని స్పష్టం చేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది.

అడుగంటుతున్న భూగర్భజలాలు.. రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితులు

(స్టోరీ) అడుగంటుతున్న భూగర్భజలాలు రాష్ట్రంలో ఆందోళనకరపరిస్థితులు గతేడాదితో పోలిస్తే సగటున 5 మీటర్ల లోతుకు పడిపోయిన నీటి మట్టాలు పెరుగుతున్న నీటి వినియోగం.. హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20 : రాష్ట్రంలో భూగర్భ జలాల పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. ఒకవైపు పెరుగుతున్న జనాభా, మరోవైపు విస్తరిస్తున్న పట్టణీకరణ, వ్యవసాయ అవసరాలతో భూగర్భ జలాల వినియోగం గణనీయంగా పెరుగుతున్నది. దీనికి తోడు వర్షపాతం, భూమిలోకి ఇంకే నీటి పరిమాణం, భూగర్భ జలాల వినియోగం మధ్య సమతుల్యత దెబ్బతిని నీటిమట్టాలు వేగంగా పడిపోతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు గతేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గిందని భూగర్భ జల వనరుల శాఖ నివేదిక వెల్లడిస్తున్నది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, నల్గొండ, సంగారెడ్డి జిల్లాల్లోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నది. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో సగటున 5 మీటర్ల మేర భూగర్భజలాల మట్టం పడిపోయినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. నీటి వనరుల సంరక్షణ, భూగర్భజలాల పునరుద్ధరణపై ప్రభుత్వం తక్షణ దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఈ పరిస్థితి స్పష్టం చేస్తున్నది. నగరాల్లో నానాటికీ తగ్గుతున్న జలాలు రాష్ట్రంలో భూగర్భ జలాలు తగ్గుతున్న ప్రాంతాల్లో గ్రేటర్ హైదరాబాద్ ముందు వరుసలో ఉన్నది. జనాభా పెరుగుదలతో పాటు నివాస సముదాయాలు, వాణిజ్య భవనాలు, పరిశ్రమలు విస్తరిస్తుండడం తో నీటి అవసరాలు పెరుగుతున్నాయి. అనేక ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు బోరు బావులపైనే ఆధారపడాల్సి వస్తున్నది. జలాలను తోడిపోస్తున్న వేగానికి అనుగుణంగా భూమిలోకి నీరు ఇంకే పరిస్థితి లేదు. ఎల్నినో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు పడలేదు. జలమట్టాలు పెరగలేదు. దీంతో వేగంగా భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. భూగర్భ జలాల లెక్కలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భూగర్భజలాల నీటిమట్టం 3.57 మీటర్ల నుంచి 10.01 మీటర్లకు పడిపోయింది. సుమారు 6.44 మీటర్లు లోతుగా నమోదైంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6.29 మీటర్లు, వికారాబాద్ జిల్లాలో 6.17 మీటర్ల లోతులో నీటిమ ట్టాలు ఉన్నట్లు అధికారులు పేర్కొం టున్నారు. మరోవైపు, నల్గొండ, సంగా రెడ్డి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో నీరు 8 నుంచి 12 మీటర్ల లోతుకు చేరినట్లు సమాచారం. ప్రాంతాలవారీగా నీటి మట్టాల్లో వ్యత్యాసాలు ఉండడం, ఒకే జిల్లాలో కొన్ని చోట్ల పరిస్థితి మెరుగ్గా ఉండగా మరికొన్ని చోట్ల దిగజారడం గమనించాల్సిన అంశం. అదే విధంగా మహబూబ్ నగర్, వికారాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో 9 నుండి 13 మీటర్ల లోతుకు పడిపోయిన మట్టాలు పడిపో యాయి. నల్గొండ, సంగారెడ్డి జిల్లాల్లో 8 నుంచి 12 మీటర్ల లోతుకు, ఖమ్మం, సూర్యాపేట, పెద్దపల్లి, జగిత్యాల వంటి కెనాల్ ఆయకట్టు ఉన్న జిల్లాల్లో 4 నుంచి 7 మీటర్ల లోతులోనే లభ్యమవుతున్నట్లు అధికారులు తెలిపారు. 10 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు వెళ్లిన ప్రాంతాలు ప్రమాదకర కేటగిరీలోకి చేరినట్లు అధికారులు తెలిపారు. భూమిలోకి ఇంకేదెంత? పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, కాంక్రీట్ నిర్మా ణాలు, పేమ్మెంట్లు పెరగడంతో వర్షపు నీరు నేరుగా భూమిలోకి ఇంకే అవకాశా లు తగ్గుతున్నాయి. చెరువులు, కుంటలు, నాలాలు, సహజ నీటి ప్రవాహ మార్గాలు ఆక్రమణలకు గురికావడం లేదా వాటి నిల్వ సామర్థ్యం తగ్గడం కూడా నీటి ని ర్వహణపై ప్రభావం చూపుతున్నది. హైదరాబాద్ లో భూగర్భ జలాల తగ్గుదలకు వర్షపాతం లోటుతోపాటు వర్షపు నీటిని సమర్థంగా భూమిలోకి ఇంకించలేక పోవడం, పట్టణీకరణ వంటి అంశాలు కారణమవుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. బోర్లు విఫలమైతే పరిస్థితి ఏంటి? భూగర్భ జలాలు మరింత లోతుకు వెళ్లడం వల్ల గృహాలు, అపార్ట్మెంట్లు, చిన్న పరిశ్రమలు, వ్యవసాయ బోర్లపై ఆధారపడే కుటుంబాలపై ప్రభావం పడే అవకాశం ఉన్నది. నీటిమట్టం తగ్గిన కొద్దీ కొన్ని బోర్లలో సరఫరా తగ్గవచ్చు. మరికొన్ని బోర్లు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంటుంది. కొత్త బోర్లు వేయడం, ఇప్పటికే ఉన్న బోర్లను మరింత లోతుకు తీసుకెళ్లడం వంటి చర్యలతో కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతున్నది. వ్యవసాయ రంగంపై ప్రభావం వ్యవసాయ రంగంలోనూ నీటి లభ్యత కీలకం. సాగు అవసరాలకు భూగర్భ జలాలపై అధికంగా ఆధారపడే ప్రాం తాల్లో...

తెలంగాణ వార్తలు

జేఎల్ స్కామ్: బీఆర్ఎస్ పాలనలో 150 మంది ఫేక్ లెక్చరర్ల నియామకం?

Staff Reporter

జేఎల్ స్కామ్లో కళ్లు తిరిగే నిజాలు బీఆర్ఎస్ పాలనలో 270 మందికి ఉద్యోగాలు 150 మంది సర్టిఫికెట్లు ఫేక్! హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఒక్కక్కటి బహిర్గతం అవుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో డిగ్రీ కాలేజీల్లో కూడా ఇదే నకిలీ దందా నడిచింది. రెగ్యులర్ అయిన 270 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లలో 150 మందికి పైగా చదువురాని పంతుళ్లు ఉన్నారని విశ్వాసనీయ వర్గాల సమాచారం. నకిలీగాళ్ల ఇష్టారాజ్యం 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో 38లో డిగ్రీ కాలేజీ కాంట్రాక్ట్ లెక్చరర్ల అంశం కూడా ఉన్నది. మొత్తం 270 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లని పర్మినెంట్ చేసుకోవడానికి ఈ జీవోలో అనుమతి ఇచ్చారు. మినిమం టైమ్ స్కేల్ కింద మరో 10 మందిని పర్మినెంట్ చేసుకోవడానికి అనుమతి ఇచ్చారు. అనంతరం పలు ప్రత్యేక జీవోలతో 270 మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పించారు. అటు మినిమ్ టేమ్ స్కేల్ కింద 9 మందిని నియమించుకున్నారు. ఇక్కడ కూడా ఫేక్ లెక్చరర్లే చక్రం తిప్పారు. చెల్లని సర్టిఫికెట్లతో శాశ్వత ఉద్యోగాలు పొంది, డిగ్రీ కాలేజీల్లో చదువులు చెబుతున్నారు. మొత్తం 150 మంది వరకూ నకిలీ లెక్చరర్లు ఉన్నారని విశ్వాసనీయ వర్గాల సమాచారం. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం హై కోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ వేసి విచారణ చేపట్టితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని విద్యార్థి సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

సాహిల్ ఫుడ్స్ యూనిట్లపై 'టీజీ సేఫ్' దాడులు.. 4 లైసెన్సులు సస్పెండ్

సాహిల్ ఫుడ్స్ యూనిట్స్ "టీజీ సేఫ్" దాడులు హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: నగరంలో సాహిల్...

సాహిల్ ఫుడ్స్ యూనిట్స్ "టీజీ సేఫ్" దాడులు హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: నగరంలో సాహిల్ ఫుడ్స్ యూనిట్లపై టీజీ సేఫ్ అధికారులు దాడులు చేశారు. కాటేదాన్ సమీపంలోని ప్రేమావతిపేటలో సాహిల్ ఫుడ్స్ చెందిన 5 తయారీ యూనిట్లలో తనిఖీలు చేపట్టారు. ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై 4 యూనిట్ల ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్లు, రిజిస్ట్రేషన్లను అధికారులు సస్పెండ్ చేశారు. ఆయా యూనిట్లలో కార్యకలాపాలు ఆపేయాలని అధికారులను ఆదేశించారు. స్నాక్స్ తయారీ కేంద్రాల్లో పేరుకుపోయిన ఆహార వ్యర్థాలు, యంత్రాల నిర్వహణలో నిర్లక్ష్యం, సరైన వెంటిలేషన్ లేకపోవడాన్ని గుర్తించారు. ఆహార పదార్థాల్లో కల్తీ అనుమానంతో 11 నమూనాలను అధికారులు సేకరించారు. నిబంధనలకు విరుద్ధమైన లేబులింగ్తో ఉన్న 55 టన్నుల ఆహార పదార్థాలను సీజ్ చేశారు. సీజ్ చేసిన ఆహార పదార్థాల విలువ రూ.33.94 లక్షలు ఉంటుందని అంచనా. ఆహార పదార్థాలను నేల పైనే నిల్వ చేసినట్లు, వివిధ పదార్థాల తయారీ సమయంలో అక్కడి సిబ్బంది గుట్కా, పాన్ మసాలా నములుతున్నట్లు గుర్తించారు.

రికార్డు సమయంలో కృష్ణా ఫేజ్-2 పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి

రికార్డు సమయంలో కృష్ణా ఫేజ్-2 పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి ఉప్పల్ బాగాయత్ సమీపంలో కారు ఢీకొని ధ్వంసమైన ఎయిర్ వాల్వ్ రక్షణ కంచెను సైతం ఢీకొనడంతో భారీగా నీటి లీకేజ్ ఘటన జరిగిన వెంటనే అప్రమత్తమైన జలమండలి ట్రాన్స్‌మిషన్ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు.. ఐదు గంటల్లోనే పునరుద్ధరణ పనులు పూర్తి ట్రాన్స్‌మిషన్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ విభాగాల సమన్వయంతో తాగునీటి సరఫరా పునరుద్ధరణ పండుగ వేళ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సత్వర చర్యలు అంకితభావంతో పనిచేసిన అధికారులు, సిబ్బందిని అభినందించిన జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: హైదరాబాద్ మహానగరానికి తాగునీటిని సరఫరా చేసే కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్-2కు సంబంధించిన ఎయిర్ వాల్వ్ ప్రమాదవశాత్తు ధ్వంసం కావడంతో ఏర్పడిన భారీ నీటి లీకేజీని జలమండలి అధికారులు అత్యంత వేగంగా అరికట్టారు. యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి కేవలం ఐదు గంటల్లోనే మరమ్మతులు పూర్తి చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. మంగళవారం ఉదయం 4 గంటల సమయంలో ఉప్పల్ బాగాయత్ సమీపంలోని నాగోల్ మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ 813 వద్ద ప్రధాన రహదారికి సుమారు 20 అడుగుల దూరంలో కృష్ణా ఫేజ్-2 పైప్‌లైన్‌కు సంబంధించిన ఎయిర్ వాల్వ్ వ్యవస్థ ఏర్పాటు చేశారు. దీని రక్షణ కోసం నిర్మించిన ఇనుప కంచెను ఓ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రక్షణ కంచెతో పాటు ఎయిర్ వాల్వ్ కూడా పూర్తిగా దెబ్బతినడంతో భారీగా నీటి లీకేజీ ఏర్పడింది. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన జలమండలి ట్రాన్స్‌మిషన్ అధికారులు సంబంధిత పంపులను నిలిపివేసి నీటి ప్రవాహాన్ని నియంత్రించారు. ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్న జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌మిషన్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి దెబ్బతిన్న ఎయిర్ వాల్వ్‌ను మరమ్మతు చేయడంతోపాటు అవసరమైన పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. ఐదు గంటల్లోనే పునరుద్ధరణ: ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు, సాంకేతిక సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగారు. అవసరమైన యంత్ర సామగ్రి, సాంకేతిక సిబ్బందిని సమీకరించి నిరంతరాయంగా మరమ్మతు పనులు కొనసాగించారు. దెబ్బతిన్న ఎయిర్ వాల్వ్ వ్యవస్థను కేవలం ఐదు గంటల్లోనే పునరుద్ధరించి, లీకేజీని పూర్తిగా అరికట్టారు. అనంతరం పైప్‌లైన్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చి సంబంధిత ప్రాంతాలకు తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. పండుగ వేళ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు: పండుగ సందర్భంగా నగరవాసులకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా జలమండలి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. అనుకోకుండా జరిగిన ప్రమాదంతో సరఫరా వ్యవస్థకు అంతరాయం ఏర్పడినప్పటికీ, అధికారులు, సిబ్బంది పండుగను సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో నిరంతరాయంగా శ్రమించి మరమ్మతులను సకాలంలో పూర్తి చేశారు. తద్వారా తాగునీటి సరఫరాలో అంతరాయాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించగలిగారు. అధికారులు, సిబ్బందికి ఎండీ అభినందనలు: ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, అత్యంత సమన్వయంతో రికార్డు సమయంలో మరమ్మతు పనులను పూర్తి చేసిన ట్రాన్స్‌మిషన్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ విభాగాల అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక సిబ్బందిని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పండుగ సమయంలోనూ ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ, అంకితభావంతో విధులు నిర్వర్తించడం అభినందనీయమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు, సిబ్బంది ఇదే విధమైన అప్రమత్తత, సమన్వయం, వేగవంతమైన స్పందనతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీటిని అందించడమే జలమండలి ప్రథమ ప్రాధాన్యమని, సరఫరా వ్యవస్థలో అనుకోని సాంకేతిక సమస్యలు తలెత్తినప్పటికీ వాటిని సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు.

తాజా వార్తలు

- వైభవోపేతంగా శ్రీవారి చక్రస్నానం
- హైదరాబాద్‌లో అలరించిన 'సంకీర్తన స్వర సమ్మేళనం'

తెలంగాణ వార్తలు

ఘనంగా ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు.. త్వరలో ఎస్వీ మ్యూజియం ప్రారంభం

Staff Reporter

ఘనంగా ముగిసిన శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు.

ఘనంగా ముగిసిన శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు.. భక్తులకు విశేష సేవలు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడి.. త్వరలో భక్తులకు అందుబాటులోకి ఎస్వీ మ్యూజియం** తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా, విజయవంతంగా ముగిశాయని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన ఉత్సవాల్లో లక్షలాది మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు, పోలీసు, విజిలెన్స్ సిబ్బంది సహా ప్రతి ఒక్కరికీ టీటీడీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయవంతమైన సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ నాయుడు మాట్లాడుతూ, ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని చెప్పారు. అద్భుతమైన విద్యుత్ అలంకరణలు రూపొందించిన ఉద్యోగులను అభినందించారు. భారీ వర్షాల కారణంగా కొంత ఇబ్బంది ఎదురైనా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి వాహనసేవలను దర్శించుకున్నారని తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధికారులు, సిబ్బంది భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించారని ప్రశంసించారు. భక్తుల రాకతో కళకళలాడిన తిరుమల గడిచిన ఎనిమిది రోజుల్లో 6.46 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని బీఆర్ నాయుడు వెల్లడించారు. భక్తులు హుండీ ద్వారా రూ.25.79 కోట్ల కానుకలను సమర్పించగా, 22.60 లక్షల మందికి అన్నప్రసాదాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. 2.44 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించగా, 34.34 లక్షల లడ్డూలను విక్రయించినట్లు పేర్కొన్నారు. గరుడసేవ రోజున భారీ వర్షం కురిసినప్పటికీ భక్తులకు నిరంతరాయంగా సేవలు అందించామని చెప్పారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా, వైద్య, భద్రత, పారిశుద్ధ్య ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించినట్లు వివరించారు. 6,777 మంది కళాకారుల ప్రదర్శనలు నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేశంలోని 26 రాష్ట్రాలతో పాటు ఖతర్, దుబాయ్ నుంచి వచ్చిన మొత్తం 6,777 మంది కళాకారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ప్రతిరోజూ ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన నాలుగు కళాబృందాలను గుర్తించి టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర సత్కరించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలో 60 టన్నుల సంప్రదాయ పుష్పాలు, ఐదు లక్షల కట్ ఫ్లవర్స్‌తో ప్రత్యేక అలంకరణలు చేపట్టినట్లు వెల్లడించారు. వాహనసేవలను భక్తులు సులభంగా వీక్షించేందుకు 36 భారీ డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రవాణా, వైద్య సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు భక్తుల సౌకర్యార్థం 39 ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా తిరుమలలో సుమారు ఏడు లక్షల మంది భక్తులకు ఉచిత రవాణా సదుపాయం కల్పించినట్లు చైర్మన్ తెలిపారు. 4,500 మంది శ్రీవారి సేవకులు భక్తులకు విశేష సేవలందించారని చెప్పారు. వైద్య సేవల కోసం 75 మంది వైద్యులు, 20 అంబులెన్సులను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా 2,800 మంది పోలీసులతో పాటు 2,000 మంది విజిలెన్స్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. గరుడసేవ రోజున పారిశుద్ధ్య నిర్వహణ కోసం 3,500 మంది సిబ్బంది సేవలందించారని పేర్కొన్నారు. త్వరలో భక్తులకు ఎస్వీ మ్యూజియం శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల విజయానికి సమష్టి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు మరిన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుభూతులను అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందులో భాగంగా త్వరలో ఎస్వీ మ్యూజియాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు** వెల్లడించారు. భక్తుల సహకారం, అధికారుల సమన్వయం, సిబ్బంది అంకితభావంతో నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ రక్షణ సేన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్

తెలంగాణ రక్షణ సేన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ వరంగల్ - ఖమ్మం...

తెలంగాణ రక్షణ సేన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ వరంగల్ - ఖమ్మం - నల్గొండ స్థానం నుంచి అభ్యర్థిగా ఖరారు* దసరా సందర్భంగా ప్రకటించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత* ఎన్నికల కో ఆర్డినేటర్, అబ్జర్వర్ గా సయ్యద్ ఇస్మాయిల్ హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: వరంగల్ - ఖమ్మం - నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ను పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. దసరా పండుగ శుభ ముహూర్తాన పార్టీ తరపున ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే మొదటి అభ్యర్థిగా శ్రీకాంత్ గౌడ్ ను కవిత ఖరారు చేశారు. వరంగల్ - ఖమ్మం - నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేషన్ కోసం స్టేట్ పార్టీ అబ్జర్వర్ గా సీనియర్ నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ ను నియమించారు. తెలంగాణ జాగృతిలో మొదటి నుంచి కల్వకుంట్ల కవిత వెన్నంటి నడిచారు శ్రీకాంత్.. పార్టీ అధికార ప్రతినిధిగా టీవీ చానెల్స్ డిబేట్లలో, ప్రజా సంఘాల సమావేశాల్లో పార్టీ గొంతుకగా నిలిచారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ స్థాపించిన తర్వాత మొదటిసారి శాసన మండలి ఎన్నికల బరిలో పార్టీ అభ్యర్థులను కవిత రంగంలోకి దించుతున్నారు. పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసే మొదటి అభ్యర్థిగా అధికారికంగా శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించారు.

తాజా వార్తలు

- హైదరాబాద్‌లో అలరించిన 'సంకీర్తన స్వర సమ్మేళనం'
- భారత్‌లోనూ ప్రభుత్వ మార్పు కుట్రలు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- వైభవోపేతంగా శ్రీవారి చక్రస్నానం
- హైదరాబాద్‌లో అలరించిన 'సంకీర్తన స్వర సమ్మేళనం'
- భారత్‌లోనూ ప్రభుత్వ మార్పు కుట్రలు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- వైభవోపేతంగా శ్రీవారి చక

జాతీయ వార్తలు

భారత్‌లోనూ ప్రభుత్వ మార్పు కుట్రలు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

Staff Reporter

భారత్‌లోనూ ప్రభుత్వ మార్పు కుట్రలు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: భారత్‌లోనూ ప్రభుత్వాన్ని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్, ఫ్రాన్స్, నేపాల్‌లలో చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ, ఇలాంటి ప్రయత్నాలు భారత్‌లోనూ కొనసాగుతున్నాయని ఆరోపించారు. అయితే, దేశంలో ప్రభుత్వ మార్పు జరగదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నాగ్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన ఆర్ఎస్ఎస్ విజయదశమి కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ అభివృద్ధి చెందడం, అంతర్జాతీయంగా బలమైన దేశంగా ఎదగడం కొన్ని శక్తులకు ఇష్టం లేదని మోహన్ భగవత్ అన్నారు. దేశాన్ని, హిందూ సమాజాన్ని, ఆర్ఎస్ఎస్‌ను బలహీనపరిచేందుకు కొన్ని శక్తులు ప్రణాళికలు రచిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు కూడా అధికారంపై ఆశతో ఇలాంటి ప్రయత్నాలకు తోడ్పడుతున్నారని ఆరోపించారు. ఫ్రాన్స్‌లో జరిగిన నిరసనలు, బంగ్లాదేశ్, నేపాల్‌లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, పాశ్చాత్య దేశాల నుంచి వస్తున్న ప్రభావాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశంలో సమస్యలు తలెత్తినప్పుడు ప్రజలు ఉద్యమాలు చేయడం సహజమని భగవత్ అన్నారు. అయితే, ఆ ఉద్యమాలు సమస్యలకు పరిష్కారాలను కనుగొనే దిశగా సాగాలని సూచించారు. సమాజంలో ద్వేషాన్ని, విభేదాలను పెంచేలా ఉండకూడదని పేర్కొన్నారు. ఓట్ల కోసం, ప్రజాదరణ కోసం మాత్రమే ఉద్యమాలు చేపట్టడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. సమాజంలో చర్చలు, పరస్పర సంభాషణల ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని అన్నారు.

సాంస్కృతికం

వైభవోపేతంగా శ్రీవారి చక్రస్నానం

Staff Reporter

వైభవోపేతంగా శ్రీవారి చక్రస్నానం చక్రధారుడి దివ్యస్నానం..
పుష్కరిణిలో వేలాది మంది భక్తుల పుణ్యస్నానాలు లోకక్షేమం, సకల జీవరాశుల శ్రేయస్సు కోసం పవిత్ర అవభృథ స్నానం తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20: శ్రీవేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపు ఘట్టమైన చక్రస్నానం మంగళవారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామివారి పుష్కరిణిలో పవిత్ర స్నానం చేయించగా, వేలాది మంది భక్తులు పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. వైభవంగా పల్లకీ ఉత్సవం చక్రస్నానానికి ముందు తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల వరకు స్వామివారి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. అనంతరం ఉదయం 6 నుంచి 8.30 గంటల వరకు శ్రీ భూవరాహస్వామివారి ఆలయ ముఖమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. వేదమంత్రాల నడుమ స్నపన తిరుమంజనం పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్వామివారికి, అమ్మవార్లకు అభిషేకం చేశారు. వైఖానస ఆగమోక్తంగా నిర్వహించిన ఈ పవిత్ర క్రతువులో శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలను ఉపయోగించారు.టీటీడీ వేదపారాయణదారులు ఉపనిషత్తు మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం తదితర వేదమంత్రాలను పఠించారు. అనంతరం తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి పాశురాలను పఠించారు. స్వామివారికి, అమ్మవార్లకు విశిష్టమైన పుష్పమాలలను అలంకరించారు. లోకక్షేమం కోసం పవిత్ర అవభృథ స్నానం తొమ్మిది రోజులపాటు వైభవంగా నిర్వహించిన బ్రహ్మోత్సవాలకు చక్రస్నానం సంపూర్ణతను చేకూర్చే పవిత్ర ఘట్టం. లోకమంతా సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, సకల జీవరాశులకు శుభం కలగాలని ఆకాంక్షిస్తూ ఈ అవభృథ స్నానాన్ని నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలను మహాయజ్ఞంతో సమానంగా భావిస్తారు. యజ్ఞం ముగింపులో నిర్వహించే అవభృథ స్నానం మాదిరిగానే, బ్రహ్మోత్సవాల ముగింపులో చక్రస్నానం నిర్వహించడం సంప్రదాయం. ఉత్సవాల ద్వారా సమస్త లోకానికి శుభం కలగాలని, క్రతువుల సంపూర్ణ ఫలాలు లభించాలని ఈ సందర్భంగా ప్రార్థిస్తారు. సుదర్శన చక్ర స్పర్శతో పుష్కరిణి జలాలకు పవిత్రత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించిన అనంతరం శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లను పవిత్ర పుష్కరిణి జలాల్లో ముంచి చక్రస్నానం చేయించారు. అదే సమయంలో భక్తులు పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ దివ్య ఘట్టాన్ని దర్శించినవారికి, బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నవారికి స్వామివారి అనుగ్రహంతో పాటు ఉత్సవ యజ్ఞఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. భక్తిభావం, వేదమంత్రాల నడుమ జరిగిన చక్రస్నానంతో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బీ ఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సిహెచ్. వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మి, డాలర్ దివాకర్ రెడ్డి, నరేష్ కుమార్, నన్నపనేని సదాశివరావు, జాస్తి పూర్ణ సాంబశివరావు, ఆనంద సాయి, జేఈవో (హెచ్ అండ్ ఈ)గోపీనాథ్, సీవీఎస్వో మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఇతర అధికారులు, శ్రీవారి సేవకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సాంస్కృతికం

హైదరాబాద్‌లో అలరించిన ‘సంకీర్తన స్వర సమ్మేళనం’

అలరించిన ‘సంకీర్తన స్వర సమ్మేళనం’ హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21: మీనాక్షి గ్రూప్ ఆబాలగోపాలం ఆధ్వర్యంలో ‘సంకీర్తన స్వర సమ్మేళనం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించారు . కార్యక

Staff Reporter

అలరించిన ‘సంకీర్తన స్వర సమ్మేళనం’ హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21: మీనాక్షి గ్రూప్...

అలరించిన ‘సంకీర్తన స్వర సమ్మేళనం’ హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21: మీనాక్షి గ్రూప్ ఆబాలగోపాలం ఆధ్వర్యంలో ‘సంకీర్తన స్వర సమ్మేళనం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించారు. కార్యక్రమంలో అమృత మహాభాష్యం మ్యూజిక్ అకాడమీ (అమ్మ), ఆబాలగోపాలం గాయనీ, గాయకులు పాల్గొని సంకీర్తనలు ఆలపించారు. గాయని, సంగీత దర్శకురాలు అమృత మహాభాష్యంతో పాటు బాల, యువ కళాకారులు గాన ప్రదర్శనలు ఇచ్చారు. వేద ప్రణవ్, వేద కార్తికేయ, అన్న జేష్ణ, నిత్య శ్రీహిత, పి. కార్తికేయ అభిరామ్, విశాల్ ఆర్యన్ బూరెల, సాన్వి, వైష్ణవి ప్రార్థన, గాయత్రి, వైష్ణవి, లహరి, శ్రీనిధి, సారన్యక్షిత, ఎ.వి. అశ్మిత రెడ్డి, ఎన్. జైత్ర, వి. మనస్వినిని పాల్గొన్నారు. కీబోర్డ్ కె. రాజేశ్వరరావు, తబలాపై సూర జగన్నత్తు రెడ్డి వాద్య సహకారం అందించారు. జి. శ్రీనివాస్ కుమార్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మీనాక్షి గ్రూప్ ఆబాలగోపాలం వ్యవస్థాపకురాలు తనికెళ్ల సూర్య మీనాక్షి సమన్వయం చేశారు.